## తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు అండగా ఉండాలిః ఎస్పీ



**సూర్యాపేట ఆగస్టు 28 మనం ప్రతినిధిః**

పోలీస్ గ్రీవెన్స్‌డే అందిన పిర్యాధులను అర్హత మేర సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే సందర్భంగా బాధితుల నుండి పిర్యాధులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పిర్యాధులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు అండగా ఉండాలని, భరోసా కల్పించాలని ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 9 ఆర్జీలు అందినట్లు పేర్కొన్నారు.




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 29 | ఆగస్టు | 2023 | పేజీలు : 8


# ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్





**సూర్యాపేట ఆగస్టు 28 మనం ప్రతినిధిః**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల ధరఖాస్తులను అర్హత మేర పరిశీలించి వెంటనే పరిష్కరించేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాధితుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భూసమస్యలపై వస్తున్న ధరఖాస్తు లను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త మాడ్యూల్స్ ను ప్రవేశపెట్టిందని, వీటి ద్వారా భూ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఎమ్మార్వోలు భూ సమస్యలపై ధరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయాల్లో పని చేస్తున్న స్వీపర్లకు జీతం ఇవ్వక పోవడంపై మండి పడ్డారు. అంతకు ముందు కలెక్టరేట్ బయట నడవలేకుండా ఉన్నటువంట వికాలాంగుల వద్ద నుండి ముందుగా కలెక్టర్ స్వయంగా ధరఖాస్తులను స్వీకరించారు. ఎమ్మార్వోలు ఇరిగేషన్ ల్యాండ్ నివేధిక ను సాయంత్రం వరకు అందజేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ధరఖాస్తులు 48 అందాయాని, ఇందులో రెవెన్యూ పరిధి 35, మిగిలిన 13 వివిధ శాఖలనుండి వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు వెంకట్‌రెడ్డి, ప్రియాంక, అధికారులు డిఆర్‌డిఓ కిరణ్, జడ్పీ సీఈఓ సురేష్, డిపిఓ యాదయ్య, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డిటిడిఓ శంకర్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యు జ్యోతి పద్మా, డిఈఓ ఆశోక్, పాల్గొన్నారు.

## అవినీతి పెంచిపోషిస్తున్న మంత్రి : సంకినేని



**సూర్యాపేట టౌన్**
**ఆగస్టు 28 మనం న్యూస్ః**

జిల్లాలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అవినీతి అక్రమాలను పెంచిపోషిస్తున్నాడని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావ్ ఆరోపించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేట పట్టణ పరిధిలో సూమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అప్పటి కలెక్టర్ సురేందర్ మోహన్ తెలిపారని అన్నారు. నల్ల చెరువు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నట్లు అప్పటి కలెక్టర్ సురేందర్ మోహన్ తె లిపారని పేర్కోనారు. ప్రభుత్వ భూమిలో జిల్ల కలెక్టరేట్‌ను నిర్మాణం చేపట్టకుండా ఆయన అనుచరులు, రాజకీయ నాయకులకు సంబంధించిన భూములకు ధరలు రావడం కోసం జిల్లా కలెక్టరేట్ భవన సముదాయన్ని కుడకుడకు మార్చరాని ఆయన ఆరోపించారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లాకు మరో నయిమ్‌లాగా మారాడని, ప్రభుత్వ భుములు ఎక్కడున్న ఆయన అనుచరులతో కబ్జా చేయిస్తున్నాడని, రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులంలోకి వస్తే ప్రజల ధన, మాన, ప్రాణలకు రక్షణలేకుండా పోతుందని, రానున్న ఎన్నికల్లో మంత్రి చేసిన అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓడిస్తామన్నారు.

## బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ నాకే వస్తుంది

- హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారు
- పార్టీ టికెట్ రాకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేస్తా..
- ఓజో ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లుట్ల రఘు



**హుజూర్‌నగర్,ఆగస్టు28,మనంన్యూస్ః**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12అసెంబ్లీ స్థానాలలో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ నుండి తనకు టికెట్ వస్తుందని ఓజో ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లుట్ల రఘు తెలిపారు. పట్టణంలోని ఓజో ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన వాడిగా స్థానికుడినైన తనకు నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహణ ఉందని ఇప్పటికి మారుమూల ప్రాంతాలలో ఎక్కడి సమస్యలక్కడే ఉన్నాయని ప్రజా సమస్యలు తెలుసుకుని నేను పుట్టిన ఈ ప్రాంతానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఓజో ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు, నిరుద్యోగులకు, గుడికి, బడికి అవసరమైన సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆపదలో అవసరంలో ఉన్నవారు రఘు అన్నను అడిగితే తక్షణమే సహాయం చేస్తాడు అన్న పేరు తెచ్చుకున్నారన్నారు. మతాలకు, ప్రాంతాలకు, వివిధ రాజకీయా పార్టీలకు అతీతంగా ఎవరు ఏ సహాయం అడిగిన చేస్తానన్నారు. అధికార ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాతో టచ్‌లో ఉన్నారని ప్రజల ఆశీర్వధం ఉందని కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నానని టికెట్ తనకే వస్తుందన్న నమ్మకం ఉందని రాని యడల స్వతంత్ర అభ్యర్థిగానైన పోటి చేస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న, శివారెడ్డి, రాచకొండ సైదులు, బొమ్మకంటి సైదులు, శివశంకర్, రసూల్, ఆవులపాటి శ్రీను, ఓజో టీం సభ్యులు పాల్గొన్నారు.

2 మనం | Follow : @Manamnews | మంగళవారం | నల్లగొండ | 29 08 2023 | www.manamnews.com | epaper.manamnews.com | నల్లగొండ

# అక్షరాస్యతపై అవగాహన



**పెన్‌పహాడ్ ఆగస్టు 28 మనం న్యూస్:** ప్రతి ఖాత దారుడు పిఎంజెజెబివై, బిఎంబిఎస్‌బివై, ఎపివై ఇన్స్‌రెన్స్ చేయించుకుని ఆర్థిక రక్షణ పొందాలని ఎపిజివిబి మేనేజర్ వెంకటే శ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంక్ సౌజనంతో ఖాతదారులకు ఏటిఎం వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బ్యాంక్ ఖాతదారులు తప్పని సరిగా ఇన్స్‌రెన్స్ చేయించుకోవాలని వాటి మూలంగా కుటుంబానికి భరోసా ఉంటుందని, గ్రామంలో ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాత ను తీసుకుని లావాదేవిలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జగదీష్‌కుమార్, రమ్య, ప్రశాంత్, సాలయ్య, సాయన్న, ఖాతదారులు ప్రవీణ్ తదితరులు పాల్గోనారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్, ఆగస్టు28,మనంన్యూస్:** పట్టణంలోని అమ్మ ఆసుపత్రిలో పేషెంట్‌కు బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా సోమవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందించి బ్లడ్‌డోనర్ ఏపూరి గణేష్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్లి బి పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు గణేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# ముమ్మాటికి తుంగతుర్తి నియోజకవర్గంలో గెలిచేది కిశోర్ అన్నే



**తుంగతుర్తి, ఆగస్టు28(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ముమ్మాటికి గెలిచేది ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కిశోర్ ఎమ్మెల్యే అయిన తర్వాత తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఈనియోజకవర్గంలో రోడ్లు, గ్రామాలు అభివృద్ధి ఏవిధంగా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతిపక్షాలు ఎమ్మెల్యే కిశోర్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలను మాన కొని అభివృద్ధిలో మమేకం కావాలన్నారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ది చెప్తారని హెచ్చరించారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మండల రైతుబంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్, నాయకులు తునికి సాయిలు, దుర్గయ్య, ఎల్లబోయిన బిక్షం, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**హుజూర్‌నగర్,ఆగస్టు28,మనంన్యూస్:** నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారిరాంరెడ్డి అన్నారు. పట్టణంలోని10వ వార్డుకు చెందిన కుర్రి నవీన్‌కు మంజూరైన రూ. 24వేలు, కుర్రి నాగయ్యకు మంజూరైన రూ. 30వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి వార్డులో లబ్ధిదారుల ఇంటి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పులిచింతల వెంకట్‌రెడ్డి, జడ అంజి, నాగరాజు, పేరం నర్సింహ, జడ సైదులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు వెంకయ్యకు ఘననివాళి



**పెన్‌పహాడ్ ఆగస్టు 28మనం న్యూస్:** మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డుమెంబర్ మోలుగురి వెంకయ్య(85) అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని భౌతికగాయానికి పూలమాలవేసి,కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, రవి, నర్సయ్య, రాంబాబు, కృష్ణ, అంజిబాబు, గోపాల్‌రెడ్డి, గోపిరెడ్డి, రాములు, సోమయ్య, సుధాకర్, బిక్షం, సైదులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి నెల 27కు అవగాహన సదస్సు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 28 మనం న్యూస్:** ప్రోవిడెడ్ ఫండ్(పిఎఫ్) పై ప్రతి నెల 27 తేదిన జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సును నిర్వహించబడుతుందని ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయమార్కెట్‌లో నిధీ ఆప్కే నికల్-2.0 కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... జనవరి 2023 నుండి ఈ సదస్సును ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ అవగాహన కార్యక్రమం భారత దేశ వ్యాప్తంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిష్య నిధీ(పిఎఫ్) కి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఆన్‌లైన్‌లో వచ్చే సమస్యల నివృత్తి గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ఏ నాగు నాయక్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ధనుంజయ్, నోడల్ ఆఫీసర్ అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## తన భూమిని తనకు ఇప్పించండి

**సూర్యాపేట టౌన్ 28 మనం న్యూస్:** పట్టణంలోని గాంధీనగర్‌లో తమకు ఉన్న భూమిని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అక్రమంగా ఆక్రమించాడని వెంటనే తమకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరుతూ సోమవారం బాధితుడు ఉగ్గం బుచ్చిరాములు అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2020 సంవత్సరంలో తనపై, తనకుటుంబ సభ్యులపై జానయ్య యాదవ్ తన అనుచరులతో కలిసి దాడి చేశారని, భయభ్రాంతులకు గురైన తాము గ్రామంలోని కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి సహాయంతో ఈ ప్రాంతం నుండి వెళ్లిపోయామని, గత వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలను తెలుసుకుని తన స్వంత నివాసానికిరావడం జరిగిందని పేర్కొన్నారు. తమకు చెందిన భూమిని వట్టె జానయ్య యాదవ్ ఆక్రమించి, అక్కడ వెంచర్లు, బస్టాండ్‌ను ఏర్పాటు చేశాడనితెలిపారు. ఇప్పటికైన పోలీసులు, సంబంధిత అధికారులు తమ భూమిని తనకు ఇప్పించాలని కోరారు.

## ఎంపిడిఓ, సీనియర్ అసిస్టెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట ఆగస్టు 28 మనం ప్రతినిధి:** హుజూర్‌నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శాంతకుమారి మండల పరిషత్ తీర్మానం, ఆమోదం లేకుండానే తనకు ఇష్టం వచ్చినవారికి అభివృద్ధి పనులు చేసేందుకు సహకరిస్తుందని, దీనికి వారి వద్ద నుండి పర్సంటేజ్‌లు తీసుకుని పనులను అప్పజెబుతున్నారని హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా అధనపు కలెక్టర్ ప్రియాంకకు పిర్యాధును అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ....... మండల పరిషత్ అధ్యక్షుడు అయిన తనను లెక్క చేయకుండా తన ఇష్టరీతిన వ్యవహరిస్తు తన తప్పులను ఎత్తి చూపుతే నాపైనే జిల్లా అధికారులకు పిర్యాధు చేస్తుందని అన్నారు. అలాగే జరిగిన అభివృద్ధిపనులపై సీనియర్ అసిస్టెంట్‌ను వివరాలు అడుగగా ఎంపిడిఓ నీకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని చెప్పాడని, సిబ్బంది తనతో అన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అభివృద్ధి పనుల తీర్మానాలకు సంబంధించిన జిరాక్స్ కాపీలను ఇవ్వాలని అడుగగా కనీసం అవికూడా ఇచ్చేదిలేదని ఎంపిపిని అయిన తనను అవమానించారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఎంపిడిఓ సీనియర్ అసిస్టెంట్‌లు కలిసి ప్రజా ప్రతినిధిపైనే, నేను తీర్మాన పుస్తకం దొంగతనం చేశానని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి నా పరువు మర్యాధాలకు భంగం కలిగించారని ఈ విషయమై జడ్జీ సీఈఓ సురేష్‌కు సైతం పిర్యాధు చేశానని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు జరిగితే ప్రోటో కాల్ ప్రకారం తనకు ఆహ్వానం తెలపడంలేదని, తనను అవమాన పరుస్తు వస్తున్న వీరిద్దరిపై తక్షణమే కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రవణ నక్షత్ర యుక్త" ప్రతి మాస "శాంతికల్యాణము"

**కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్:** జైశ్రీమన్నారాయణ,ఓం నమో వేంకటేశాయ భక్తమహాశయులకు శుభవార్త బండపాలెములో సువిశాలమైన బండమీద శాశ్వతముగా స్వయంభువుగాను, స్వయం వ్యక్తంగాను వెలసియుండి ఎన్నో మహిమలను జూపుచున్న శ్రీదేవల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈ శోభకృత్ నామసంవత్సర నిజ(మైన )శ్రావణమాస శుద్ధ త్రయోదశి, మంగళవారము ది. 29/08/2023 నాడు ఉదయం 9 గంటలకు శ్రవణ నక్షత్ర యుక్త ప్రతి మాస శాంతికల్యాణము జరుపబడును. వివాహసంబంధాలు కుదరని పెండ్లీడు పిల్లలకు త్వరగా వివాహము జరుగుటకు,సంతానము కొరకు పరితపించు దంపతులకు శీఘ్రముగా సంతాన ఫలమందుకొనుటకు మరియు వీసాల వంటి విదేశ విద్య, ఉద్యోగము,స్థిరనివాసము ఇత్యాది సద్వాంఛలను నెరవేర్చు కొనుటకును చక్కని మార్గమీ శాంతి కల్యాణము .దీనిలో పాల్గొనుట శుభప్రదమ ుమరియు గ్రహదోషాలు ,గృహ దోషాలు,నరపీడ ,నరఘోష నర దృష్టి నివారణములకు ,మానసికప్ర శాంతతకు,ఆరోగ్య సకల సౌభాగ్యములకు అత్యంత శక్తిమంతమైనది,సత్త్వర ప్రయోజన దాయిని అయిన శ్రీ సుదర్శన నారసింహ మహా యాగము తేది 31/08/2023,గురవారము శ్రావణ శుద్ధపౌర్ణమి,గురువారమునాడు ఉదయం 9గంటలకు చేయుటకు భగవద్భాగవత సంకల్పము చేయనైనది.ఈరెండు కార్యక్రమాలలో విడివిగాగానీ పాల్గొని,రెంటియందుగానీ పాల్గొనవచ్చును.ఆసక్తి గల భక్తమహాశయులు వెంటనే తమరు పాల్గొను



నట్లు తెలుపగలరు.అర్చకులు మరియు చైర్మన్ ముడుంబై వేణుగోపాలాచార్యులు 95530 93569,సహాయార్చకులు ముడుంబై లక్ష్మణాచార్యులు 9948174127.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

## -పాల్గొన్న గుత్తా సుఖేందర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య





**చిట్యాల, ఆగస్ట్ 28(మనం న్యూస్ ):** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడీ 1 %డ% 2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు . అనంతరం వెంబాయి గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 3 లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామంలో రూ. 15 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, రూ. 10 లక్షలతో పూర్తి చేసిన సిసి రోడ్లను ప్రారంభించిన శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. అనంతరం నేరేడ ఆవాస గ్రామమైన గాడిరెడ్డిపల్లిలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ , ఎంపీపీ కొలను సునీత, గుప్తా యువసేన జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్స్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వలిగొండ, ఆగస్టు 28 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. ముఖ్యంగా మండలంలోని వివిధ గ్రామాల మధ్య అస్త వ్యస్తంగా వున్న రోడ్లు, మండలంలో పేదలకు మంజూరు కాని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, బీసీబందు, దళిత బందు, మరియు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పొలు నాగయ్య గౌడ్, శ్రీనివాస్, అమరేందర్, సంతోష్, నరేష్, వెంకటేష్, శివ, సందీప్, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# శ్రీశైలం మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు బొల్లం మల్లయ్య యాదవ్ కు ఉండాలని ప్రత్యేక పూజలు

**కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్:**శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ రెండవసారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం కేసీఆర్ ఎంపిక చేసిన సందర్భంగా రెండవసారి కూడా కోదాడలో విజయకేతనం ఎగరవేయాలని శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబికమల్లిఖార్జున స్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో భాగంగా కోరిన కోరికలు నెరవేర్చే శ్రీశైలం క్షేత్రపాలకుడైన శ్రీ బయలు వీరభద్ర స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించి మల్లికార్జున స్వామి అనుగ్రహంతో బొల్లం మల్లయ్య యాదవ్ రెండవసారి నియోజకవర్గ శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అందుకు శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆశీస్సులు కోదాడ నియోజకవర్గంపై ఎల్లవేళలా ఉండాలని కోదాడ నియోజక ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర్,పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సోమపంగు నాగరాజు,పట్టణ యూత్ ఉపాధ్యక్షులు తమలపాకుల లక్ష్మీనారాయణ, యువజన నాయకులు అప్పికట్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దాత.. మాజీ జడ్పిటిసి తండూ సైదులు గౌడ్



**మాడ్గులపల్లి ఆగస్టు 28( మనం న్యూస్):** గజలాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి తండూ సైదులు గౌడ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గజలాపురం గ్రామంలో డా:బి.ఆర్.అంభేద్కర్ విగ్రహ నిర్మాణం కొరకు విగ్రహాన్ని కోరగా వెంటనే తాను అంగీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆయన మన రాజ్యాంగ నిర్మాత ఇంత పెద్ద మహనీయుడు విగ్రహం దాతగా నా దగ్గరికి రావడం నాకు కూడా చాలా సంతోషంగా ఉన్నది కాబట్టి త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానుఅని పేర్కొన్నారు. విగ్రహ ధాత అయిన తండు సైదులుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బారి కొండయ్య, ఉగ్గిడి సత్యనారాయణ, ఉగ్గిడి శంకర్, జక్క నాగయ్య,జక్క నాగరాజు, గడగోటి రాంబాబు,ఉరిబెండి లింగయ్య, దూదిమెట్ల నాగరాజు, గడగోటి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఒకరి రిమాండ్.... ఎస్సై డి. విజయ్ కుమార్



**వేములపల్లి ఆగస్టు 28( మనం న్యూస్):** దొంగతనం కేసులో ఒక వ్యక్తిని రిమాండుకుతరలించినట్లు ఎస్సై డి. విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన గొట్టిపర్తి ఎల్లమ్మ తన ఇంటిలోని బీరువాలో ఒక జత కాళ్ల పట్టీలు, నాలుగు కాళ్ల మెట్టెలు, లక్ష్మీదేవి బొమ్మ ఉన్న చిన్న బంగారు బిల్లాతో పాటు మరికొంత డబ్బును దాచి పెట్టింది. ఈ బీరువా లోని వస్తువులను, డబ్బును అదే గ్రామానికి చెందిన గొట్టిపర్తి నరసయ్య అపహరించినట్లు ఈనెల 25న ఎల్లమ్మ ఫిర్యాదు చేశారన్నారు.కాగా ఫిర్యాదు నమోదు చేసిన పోలీసులు సోమవారం ఉదయం 8 గంటలకు నిందితుడ్ని శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని అతడి నుంచి అపహరించిన వస్తువులను తిరిగి స్వాధీనపరచుకుని రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**భువనగిరి, ఆగస్టు 28 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో సోమవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. 17వ వార్డుకు చెందిన పేద కుటుంబాల లబ్ధిదారులు ఉడుత రజిని, గంటెపాక విజయలక్ష్మి, నూనె ముంతల వీణ, తుమ్మేటి మమత, కొండమడుగు శ్రావణి, పిట్టల రాజేశ్వరి, బంగారు సౌమ్య, కర్ల కంటి అనుష, బండ పల్లవిలకు భువనగిరి శాసనసభ్యులు, ప్రజల సేవకులు పైళ్ల శేఖర్ రెడ్డి మరియు 17వ వార్డు సేవకురాలు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ల చేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే సొంత నిధులతో పెళ్లి కానుకగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్లతో ధోభిఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు పెద్దపీట వేశారని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక రెండు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ధోభీ ఘాట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారులను వచ్చిన తర్వాత ప్రాచుర్యం కోల్పోయిన కులవృత్తుల వారికి ఆర్థికంగా ప్రోత్సహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కులవృత్తులు నిర్వహించే వారికి ఆత్మగౌరవంతో బతికేందుకు సబ్సిడీ రుణాలు కులవృత్తికి సంబంధించిన పనిముట్లు మార్కెటింగ్ సౌకర్యాలకు బ్యాంకు రుణాలతో వాహనాలు ఇలా అనేక రకాలుగా సహకారాలు అందిస్తుందన్నారు రజకుల జీవనోపాధి పెంచేందుకు ఇస్త్రీ పెట్టెలు దోబీ ఘాట్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేస్తుందన్నారు అన్ని కులాల కులవృత్తుల ప్రజలకు తోడుగా ఉంటూ సీఎం కేసీఆర్ సభను వర్గాల పక్షపాతి అని కొనియాడారు రజకులు ధోబి గార్డ్ ని సద్వినియోగం చేసుకొని కులవృత్తిలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు రెండు కోట్ల రూపాయలతో ప్రభుత్వం దోబీ ఘాట్ ను నిర్మిస్తుం



దని చెప్పారు.ఈ సందర్భంగా రజక కులస్తులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధుల ం,కౌన్సిలర్లు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ...

### బిఆర్ఎస్ యువజన నాయకుడు మజ్జిగపు శ్యాంసుందర్ రెడ్డి



**వేములపల్లి ఆగస్టు 28( మనం న్యూస్):** బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు మజ్జిగ శ్యాంసుందర్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆరుగురిపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మిరియం ఆశ్రమంలోని పిల్లలకి అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కి మరోసారి పార్టీ టికెట్ కేటాయించడంతో వారు తిరిగి విజయం సాధించాలని కోరుతూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శాంభవి దేవి పంచాదశ బ్రహ్మోత్సవాలు

**చిట్యాల, ఆగస్టు 28(మనం) :** చిట్యాల మండలం నేరడ గ్రామంలో శాంభవి దేవి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు.అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న శాంభవి దేవి పంచాదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పెందోట సత్యనారాయణ చారి అర్చకతత్వంలో జలకడవలు కుంభాభిషేకము నిర్వహించడం జరిగింది. మహిళలు జలకడవలతో ఊరేగింపుగా ఆలయానికి విచ్చేసి కుంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులతో అమ్మవారి ఆలయ ప్రాంగణం శాంభవి మాత నామస్వరనతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పెందొట వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరములుగా శాంభవి దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అనంతరం అలయ చైర్మన్ గ్రామ ప్రముఖులకు సన్మానం చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి గ్రామ సర్పంచ్ దుబ్బాక శోబా వెంకటరెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) లకు శాలువాతో సత్కరించి శాంభవి దేవి ప్రతిమను అందజేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డగానే నరసింహ, కార్యక్రమంలో పోలోజు ఈశ్వర చారి ,పెందోట శంకరాచారి కోమ్మోజు శ్రీను,సంకోజు నరసింహ చారి పెందొట కృష్ణయ్య,పెందోట బ్రహ్మచారి, పర్వతపు శ్రీను, కొమ్మోజు శ్యాం కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యశ్రీ చైర్మన్ గానియమితులైన సుధాకర్ ను సన్మానించిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



**మనం మోత్కూర్ :** ఆరోగ్య శ్రీ చైర్మన్ గా నియమితులైన పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే నేమరుగొమ్ముల సుధాకర్ రావు ను కొడకండ్ల మండలం వడ్డే కొత్తపల్లి గ్రామంలో నివాసంలో సోమవారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు నేడు తొర్రూర్ లో జరగబోయే పామ్ ఆయిల్ ప్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించ్చారు

## కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ప్రారంభించిన పున్న కైలాస్ నేత



**మునుగోడు ఆగష్టు 28(మనం న్యూస్).**మండల కేంద్రంలోని టిపిసిసి అధికారి పున్న కైలాస నేత కాంగ్రెస్ క్యాంపు కార్యాలయాన్ని ఇంచార్జ్ పాల్వాయి స్రవంతి తో కలిసి క్యాంప్ కార్యాలయం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని దిమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాటం వెంకన్న, ఎస్.కె హైమద్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### - యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న



**నల్గొండ -ఆగస్టు 28 (మనం న్యూస్) :** ప్రజా క్షేత్రంలో నేరుగా ఢీకొటే ధైర్యం లేక ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .బిసి బిడ్డ ప్రజా బలంతో రాజకీయంగా ఎదుగు తుంటే కావాలనే అగ్రవర్ణ రాజకీయ నాయ ంకులు నీడ ౕ.బుద్దిమాలిన కుటిల రాజకీయంతో అణగదొక్కాలని చూస్తున్నారని అన్నారు.తన సొంత బలంతో రాజకీయంగా ప్రజా క్షేత్రంలో ఒక బిసి బిడ్డ ఎదుగుతుంటే ప్రజలతో అతనికి వస్తున్న ఆదరణ చూడలేక అతని మీద అక్రమ కేసులు ఇరికిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని . ఇన్నిరోజులు లేనిది ఒక రోజు. 60.70 కేసులు మోపడం హాస్యాస్పం దంగా ఉందని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే రాబోయే ఎన్నికల్లో మా బిసి లా బలంతో అధికార .అగ్రవర్ణ పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దూక లక్ష్మీనారాయణ, యాదవుల విద్యావం తుల వేదిక రాష్ట్ర కన్వీనర్ అల్లి, వేణు యాదవ్, నాయకులు గజ్జి అజయ్ కుమార్ యాదవ్, నారా బోయిన వేణు,యాదయ్య యాదవ్, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు

## మద్యానికి బానిసై కొత్తపల్లి ప్రశాంత్ ఆత్మహత్య



**మనం మోత్కూర్, ఆగస్టు 28( మనం న్యూస్):** మద్యానికి బానిసైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటన మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి నర్సయ్య, సావిత్రి దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు. కుమారుడు కొత్తపల్లి ప్రశాంత్ (27) గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. హైదరాబాద్ లో కొంతకాలం హెయిర్ సెలూన్లో పని చేసిన ప్రశాంత్ ఇటీవల స్వగ్రామం వచ్చాడు. నర్సయ్య ఇద్దరు కూతుళ్ల వివాహం చేయగా, మద్యానికి బానిసైన ప్రశాంత్ ఎప్పుడూ మద్యం సేవిస్తూ అదే మైకంలో ఉండేవాడు. సోమవారం ఉదయం మద్యం మైకంలో తండ్రితో గొడవ పడినట్టు తెలిసింది. తల్లిదండ్రులిద్దరూ పనికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మద్యం మైకంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మోత్కూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే ముచ్చటగా మూడవసారి విజయం నాదే

## నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ఉపాధే నా ధ్యేయం



**యాదగిరిగుట్ట ,ఆగస్టు 28 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ఉపాధి నా ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజలు ఆశీర్వదిస్తే ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గం వర్గానికి మూడవసారి ఎమ్మెల్యేగా ప్రకటించడంతో ఎమ్మెల్యే గొంగిడి సునీత తొలిసారిగా యాదగిరిగుట్టకు వచ్చిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డికి టిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వడాయిగూడెం చౌరస్తా నుండి వైకుంఠ ద్వారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం,యాదగిరి కొండ చుట్టూ గిరిప్రదక్షణ చేసిన గొంగిడి సునీత కు స్థానికులు ఘన నిరాజనం పట్టారు. బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో నాడు నేడు జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. గతంలో ఆలేరు నియోజక వర్గంలో ఎడారిగా ఉండేదని, నియోజకవర్గం నుండి ప్రజలు వలసగా వెళ్లేవారని నేడు కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినాక ఆలేరు నియోజకవర్గంలో సస్యశ్యామ లం అయిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే జయంగా కృషి చేస్తున్నానని అన్నారు. వలసలుగా వెళ్లిన ప్రజలు నేడు వచ్చి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతు న్నారని అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో నీళ్లకు నిధులకు కొరవ లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని, జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇతర మంత్రుల తో చర్చించి నిధులను తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నానని అన్నారు. డీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోని



పాత కొత్త నాయకులను కలుపుకొని ఎమ్మెల్యే గొంగిడి సునీత మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్త పైన ఉందని అన్నారు. గతంలో ఆలేరు నియోజకవర్గ ఎలా ఉండెదో, ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఎలా ఉందో ప్రజల్లో విస్తృతంగా చర్చలు జరపాలని ప్రచారం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ , జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, ఆలేరు నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు పాల సంఘం చైర్మన్లు డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులందరికీ ఎలక్ట్రికల్ బ్యాటరీ ట్రై సైకిలను అందజేస్తాం

## - స్వయంగా దివ్యాంగులకు భోజనాన్ని వడ్డించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థిక భరోసా ని ఇస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్ లో శారీరక వికలాంగులకు అలింకో సంస్థ ద్వారా వికలాంగుల పర్సంటేజ్ ని గుర్తించి త్వరలో వారికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ ను అందించుటకు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో వికలాంగులందరికీ ఎలక్ట్రికల్ బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేస్తామని తెలిపారు. వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకొని,ఆత్మగౌరవంతో జీవించాలని ఆయన అన్నారు.దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3016/- రూపాయల నుంచి 4016/- రూపాయల పింఛన్ పెంచిందని ఆయన తెలిపారు.భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడ పింఛన్ 4016/- రూపాయలు దివ్యాంగులలకు పెంచలనే ఆలోచన చేయలేదన్నారు. కెసిఆర్ ఏ సంక్షేమ%శీ% కార్యక్రమం పథకాలు అమలు చేసిన రాజకీయ కోణంతో ఆలోచన చేయలేదు,పార్టీలు చూడలేదు,పేదరికమే గిటు రాయిగ పని చేసిన ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ అన్ని సంవత్సరాలు పరిపాలించిన 200 రూపాయిలు కంటే పెంచాలి అనే ఆలోచన రాలేదు.భారతదేశంలో కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రల్లో పింఛన్ 600/- రూపాయలు కంటే ఎక్కువ ఇవ్వటం చేత కాలేదు కానీ తెలంగాణ లో మాత్రం పింఛన్ 4000/- ఇస్తాము అని చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోస పోవద్దు.దివ్యాంగుల సోదరి సోదరులు అడగ పోయిన ముఖ్యమంత్రి కెసిఆర్ 3016/- రూపాయలు నుంచి 4016/- కు పింఛన్ పెంచిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగుల సోదరి సోదరులకు గృహలక్ష్మి పథకంలో కూడా ముందు మీకే ప్రాధాన్యత కల్పించాలని,మీకు రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు.పెళ్లిళ్ళు చేసుకునే నిరుపేదలకు 1,00,116/-రూపాయల కళ్యాణ లక్ష్మి ఇచ్చే గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని



ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు . తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నడవలేని వికలాంగులకు త్వరలో ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవితా రాధారెడ్డి,యాతాకుల జ్యోతి మధుబాబు,మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్,అన్ని మండలాలు ఎంపీడీవోలు,సిడిపిఓలు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,పట్టణ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట నరసయ్య,జొన్నలగడ్డ శ్రీనివాసరావు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తీసుకున్న రుణాలకు సకాలంలో వడ్డీ చెల్లించి అప్పులను రెన్యూవల్ చేసుకోవాలి

## - సంఘం చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి

**మోత్కూర్, ఆగష్టు 28మనం న్యూస్:** మోత్కూరు రైతుసేవా సహకార సంఘంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ కింద 469 మందికి మాఫీ జరిగిందని సంఘం చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి తెలిపారు. మోత్కూరు సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం జరిగిన సంఘం 19వ కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రుణమాఫీ కింద ప్రభుత్వం విడుదల %దీఫ్ఎష్ట్ర% రూ.కోటి 82 లక్షల 9152లతో రైతులకు రుణమాఫీ జరిగిందని,రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించినట్టు తెలిపారు. రైతులు తీసుకున్న రుణాలకు సకాలంలో వడ్డీ చెల్లించి అప్పులను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. సంఘం సర్వసభ్య సమావేశం వచ్చే నెల 25న నిర్వహిస్తామని, అదే రోజు సంఘం కార్యాలయ ఆవరణలో ఖాళీ స్థలంలో ఏడు షట్టర్లు,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాం నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఈసమావేశంలో డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, జిట్ట లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి, కారుపోతుల ముత్తయ్య, దేవసరి రాములు, బుశిపాక సుజాత, సంఘం సీఈవో కె.వరలక్ష్మీ పాల్గొన్నారు.



# దాతలు ముందుకు రావడం అభినందనీయం: సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్.



**చింతపల్లి ఆగస్టు 28 (మనం న్యూస్):** పాఠశాల అభివృద్ధి కోసం దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కొందూరు శ్రీదేవి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన శీలం శేఖర్ రెడ్డి వారి మనవరాలు శాలి రూ. లక్ష రూపాయలతో విలువైన వస్తువులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రుల కోరికలు తీర్చినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య , భోజన వసతి సౌకర్యాలు కల్పించడం మనం చేసుకున్న అదృష్టంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, వాసుదేవ రెడ్డి, స్పందన, ఎస్ఎంసి చైర్మన్ లగ్గొని ఇద్దయ్య, ఆకుతోట నరసింహ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొండురి పవన్ కుమార్, యాదయ్య, టేకుల నరసింహ, మద్దేల కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

# జాతీయ వడ్డెరల మరియు గిరిజన సంచార జాతుల సమావేశం:ఓర్సు వేలంగి రాజు



**కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్:** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు యూనియన్ మినిస్టర్ రామ్ దాస్ అథవాలే తో.. జాతీయ వడ్డెరల మరియు గిరిజన సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఓర్సు వేలంగి రాజు ఆధ్వర్యంలో త్వరలోనే కోదాడలో సమావేశం.రెండు తెలుగు రాష్ట్రాలలో వడ్డెర కులస్థుల సమస్యలను పరిష్కరించాలంటు ఢిల్లీ కి వెళ్ళిన జాతీయ వడ్డెర మరియు గిరిజన సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షులు ఓర్సు వేళంగి రాజు.రాజకీయంగా,ఆర్థికంగా, పారిశ్రామికంగా తమను గుర్తించాలంటూ.. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని మరియు యూనియన్ మినిస్టర్ రామ్ దాస్ అథవాలే ని కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జాతీయ వడ్డెరల మరియు గిరిజన సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఓర్సు వేలంగి రాజు మాట్లాడుతూ... పూర్వ కాలం నుంచి ఇంజనీరింగ్ లేని సమయంలోనే వడ్డెర కులస్తులే ఇంజనీర్లుగా మారి.. ఎన్నో అద్భుతమైన కట్టడాలను నిర్మించారని అలాంటి వారికి ఈరోజు కనీసపు కాంట్రాక్టులు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందని గుర్తుచేశారు.. రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా కూడా వడ్డెర కులస్తులకు అన్యాయం జరుగుతుందని అసెంబ్లీ స్థానాలలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా కనీసం పోటీ చేయడానికి కూడా ఏ రాజకీయ పార్టీ కూడా గుర్తించడం లేదంటూ ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సమస్యల పై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని మరియు యూనియన్ మినిస్టర్ రామ్ దాస్ అథవాలేని కలిసినప్పుడు వారు సానుకూలంగా స్పందించారని త్వరలోనే వడ్డెర సమస్యలను పరిష్కరించేందుకు సూర్యాపేట జిల్లా కోదాడకు వస్తున్నట్లు ఓర్సు వెలంగి రాజు గారు తెలిపారు.

# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లో చేరికలు

## - ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ -ఆగస్టు 28( మనం ప్రతినిధి) :** తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన వారు తమ పార్టీలో చేరుతున్నారని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో విటీ కాలనీ క్యాంపు కార్యాలయంలో నల్గొండ మండల అన్నెపర్తి.. గ్రామానికి చెందిన 200 మందికి పైగా మేకల అశోక్ రెడ్డి, బోయ నాగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంబండ వర్గాలు.... వారు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలతో లబ్ధి పొందుతున్నారని... రైతులు ఉచిత కరెంటు రైతు బీమా రైతు బంధు... లక్ష రూపాయి రుణమాఫీతో లబ్ధి పొందుతున్నారని... కెసిఆర్ నాయకత్వంలో అందరూ అభివృద్ధి ఫలాలు అందుకుంటూ.. దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించిందని... అందుకే ప్రజలందరూ కేసీఆర్ ఎ ా య ౦ ్ ు క ్ ఆ ా ్ ు ా ు నా ా ౦ ౦ [illegible] కోరుకుంటున్నారని... పార్టీ లో చేరిన వారందరూ కూడా బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రామ్ రెడ్డి, ఎదుళ్ల అరుణాకర్ రెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్, స్థానిక సర్పంచ్ మేకల అరవింద్ రెడ్డి, రంగారెడ్డి



నగర్ సర్పంచ్ మామిళ్ళ సైదులు, పొగాకు గట్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సాదిక్ వల్లి, ఎం లింగస్వామి పార్టీ చేరిన వారిలో మేకల అశోక్ రెడ్డి, మామిడి బాబు,ఎదుళ్ల అమరేందర్ రెడ్డి,గంగుల వెంకన్న తిప్పర్తి నాగరాజు, మామిడి అండాలు మేడిగే యాదమ్మ మామిడి ఎల్లమ్మ తదితరులతో పాటు 200 మందికి పైగా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

# మహా సిమెంట్ ప్రజా అభిప్రాయ సేకరణ

**మేళ్లచెరువు (మనం న్యూస్ )ఆగస్టు 28:,** ప్రజా అభిప్రాయం సేకరణ నిబంధనల మేరకు జరగాలి బందోబస్తు ఏర్పాట్లు, బారికెడింగ్ ఏర్పాట్లు, వసతుల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు. మేళ్లచేరువు మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రవేట్ లిమిటెడ్ సిమెంట్ ప్లాంట్, క్వారీ విస్తరణ కు సంభందించి 31వ తేదీన జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి పోలీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ %ఖూ% గారు పరిశీలించారు. మేళ్లచేరువు : మండల కేంద్రం లో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ సిమెంట్ ప్లాంట్ విస్తరణకు సంభందించి ఈనెల 31 వ తేదీ రోజున ప్లాంట్, క్వారీ పరిసర ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. దీనికి సంభందించి జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ %ఖూ% గారు ఈరోజు మేళ్లచేరువు మండల కేంద్రం లో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రవేట్ లిమిటెడ్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు కానున్న ప్రదేశాన్ని, క్వారీ ప్రదేశాన్ని సందర్శించి, తనిఖీ చేసి పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. బారికెడ్ ల ఏర్పాటు, సభ స్థలం స్టేజి, దుమ్ము లేవకుండా రోడ్లపై వాటరింగ్ చేయడం ఏర్పాట్లు, ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే ప్రజలకు కల్పించాల్సిన వసతులు, ప్రజలకు, ప్రభుత్వ సిబ్బందికి భోజనం ఏర్పాటు, టెంట్స్ ఏర్పాటు, మార్గాలు, పోలీసు బందోబస్తు స్కీమ్, ప్లాంట్ మ్యాప్, మొదలగు ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి ఏర్పాట్లపై సూచనలు,



సలహాలను ఇచ్చినారు. పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ సక్రమంగా నిబంధనల మేరకు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, %జ×% లు రామకృష్ణా రెడ్డి, రామలింగారెడ్డి, %ూ×% సురేష్, %ూ×% బాలకృష్ణ, మై హోమ్ సంస్థ లైజన్ జనరల్ మేనేజర్ రాంమోహన్ రావు, యూనిట్ హెడ్ శ్రీనివాస రావు, అడ్వైజర్ జగన్నాధ రావు, సెక్యూరిటీ అధికారులు రవి, బాలరాజు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఆశా మృతితో మోత్కూర్ లో విషాదఛాయలు

## నిరుపేద కుటుంబానికి చెందిన ఆశను తను చదివించి, పని నేర్పి, పెళ్లి చేస్తే నేడు ఆమె మృతి చెందటం తనను ఎంతో కలిసివేసిందని డా. జి. లక్ష్మీ నరసింహ రెడ్డి

**మనం మోత్కూర్ :** వందల మందికి జరిగిన ఆపరేషన్లలో సహాయకారిగా పనిచేసిన ఆమె కు జరిగిన ఆపరేషన్ వికటించి మృత్యువాత పడిన సంఘటన ఇది. వివరాలలోకి వెళితే..మోత్కూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ ఆసుపత్రిలో థియేటర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఎస్కే ఆశ ( 30) సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసూతి కోసం వెళ్లి శాస్త్ర చికిత్స వికటించగా ఆదివారం రాత్రి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందింది. దీంతో మోత్కూర్లో విషాదఛాయలు నెలకొన్నాయి. మోత్కూరు లోని నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్.కె నసీమా ,జలాల్ కూతురు ఎస్కే ఆశాను 2010లో తన ఆసుపత్రిలో చేర్పించుకొని పదో తరగతి , ఇంటర్, జిఎన్ఎమ్ చదివించాలని లక్ష్మీనరసింహ ఆసుపత్రి నిర్వహకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. తన వద్ద సుమారు 10 ఏళ్లుగా థియేటర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఆషా 2022 నవంబర్ 19న సూర్యాపేటకు చెందిన మొహీనుద్దీన్ తో పెళ్లి చేశామని పేర్కొన్నారు ఈ నెల 20న ప్రసూతి కోసం సూర్యాపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళగా అక్కడే ప్రసూతి అయిందని, 24న జ్వరం వచ్చి ఆపరేషన్ వికటించి తీవ్ర అనారోగ్యానికి గురైందని తెలిపారు.. ఈనెల 27న హైదరాబాద్ కు తరలించామని అక్కడ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆశ మృతి చెందిందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆశనుతను చదివించి, పని నేర్పి, పెళ్లి చేస్తే నేడు ఆమె మృతి చెందటం తనను ఎంతో కలిసివేసిందని లక్ష్మీ నరసింహ రెడ్డి వివరించారు. సోమవారం సూర్యాపేటలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు జరగగా తనతో పాటుగా హైదరాబాద్ పీర్జాదిగూడ మేయర్ సతీమణి జక్కా క్రాంతి,డాక్టర్లు రవి, మధు,



మోత్కూరు కౌన్సిలర్ గుర్రం కవిత , మోత్కూ రు , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై దామోదర్ రెడ్డి, మహమూద్ అలీ, ఖాసీం, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ పన్నాల శ్రీనివాసరెడ్డి, రెడ్ క్రాస్ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బిసు మచ్చగిరి, మోత్కూరు నుంచి తరలివచ్చిన అనేకులు అంత్యక్రియలో పాల్గొన్నట్లు వివరించారు

## ఆలయ అభివృద్ధికి కృషి: దేవస్థాన కమిటీ చైర్మన్ పున్న సత్యనారాయణ

**చింతపలి ఆగసు 28 (మనం న్యూస్):** ఆలయ అభివృదికి నిరంతర



కృషి చేస్తానని దేవస్థాన కమిటీ చైర్మన్ పున్న సత్యనారాయణ తెలిపారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామానికి చెందిన కాశగోని యాదయ్య సతీమణి వరలక్ష్మి (శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్) రూ. సోమవారం ఆలయ అభివృద్ధి కోసం 5016/- అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సభ్యులు గడ్డం ఆంజనేయులు (స్టార్ టీవీ), సంబారి శ్రీనివాసు, మస్న దామోదర్, అంకం చంద్రశేఖర్, రావిరాల మధు, మాల్ మార్కెట్ డైరెక్టర్ బాధపెల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్, పాల్గొన్నారు.

## కోదాడ ప్రాంత వాసిగా ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్యేగా బరిలో ఉన్న:సాముల జైపాల్ రెడ్డి

**కోదాడ,ఆగష్టు 27మనం న్యూస్:**




కోదాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని సాముల జైపాల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాముల జైపాల్ రెడ్డి అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ బంకేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీర్వదించి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు చేయడంతో పాటు ప్రత్యేక కార్యాచరణతో నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.మోతే,నడిగూడెం నాన్ ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు.జైపాల్ రెడ్డి ఫౌండేషన్ తో కొద్ది మందికి మాత్రమే సేవలందించే అవకాశం ఏర్పడిందని అదే ఎమ్మెల్యేగా లక్షలాది మంది ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని ఉన్నత విద్యలు అభ్యసించి అమెరికాలో ఉద్యోగం వ్యాపారాలు చేస్తూ వాటిని వదిలివేసి ప్రజల కోసం కోదాడ ప్రాంత వాసినిగా వచ్చానన్నారు.కోదాడ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.గత కొద్ది రోజుల నుండి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 35 గ్రామాలు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో పాదయాత్ర చేశానన్నారు.గ్రామ గ్రామన ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని ప్రజలందరి సమస్యలు తెలుసుకున్నానని ఎమ్మెల్యేగా విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ నుండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పోటీ పడలేకపోతున్నారని ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను ఆశీర్వదించి టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# 50 వేల మెజారిటీ తగ్గితే రాజకీయాలను తప్పుకుంటాం

:తెలంగాణలో 70 సీట్లు గెలవబోతున్నాం:ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి




**కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి 50 వేలకు పైగా మెజారిటీ వస్తుందని రానిపక్షంలో తాము శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటామని మాజీ పీసీసీ అధ్యక్షుడు ఎంపీ ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల విద్యార్థి యువజన సమ్మేళ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరీక్షా సమయం ఆసన్నమైందన్నారు.30 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్న తాను ఇలాంటి అరాచక వ్యవస్థను పాలనను ఎన్నడూ చూడలేదన్నారు.ప్రభుత్వం పాలకులు సిగ్గు శరాన్ని వదిలి ప్రజలను పలు విధాలుగా దోచుకుంటూ తిరిగి ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన విమర్శించారు.కోదాడలో ఎమ్మార్వో,ఎండిఓ,సబ్ స్టేషన్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాలు తన హయాంలోనే నిర్మించామన్నారు.ప్రస్తుతం అధికార అహంభావంతో వ్యవహరిస్తున్న నాయకులను అధికారులను తమ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.నీళ్లు నిధులు నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు రాష్ట్రంలో 40 లక్షలకు పైగా నిరుద్యోగులు ఉన్నారని అందులో 25 లక్షల మంది టీఎస్పీఎస్సీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు మూడు వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తానన్న ప్రభుత్వం నేటికీ ఒక్క రూపాయి కూడా నిరుద్యోగులకు చెల్లించలేదన్నారు.అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నప్పటికీ నేటి వరకు 10 సంవత్సరాల పాలనలో కొన్నింటిని కూడా భర్తీ చేయలేకపోవడం ప్రభుత్వ అసమర్థత నిదర్శనం అన్నారు.నోటిఫికేషన్లను జారీ చేసిన కొన్ని ఉద్యోగాలకు సైతం అధికార పార్టీ నాయకులు అధికారులు కలిసి పేపర్ లీకేజీల పేరుపై అవినీతికి పాల్పడ్డారన్నారు.తెలంగాణలోని 11 యూనివర్సిటీలలో నేటి వరకు ఖాళీగా ఉన్న రెండు వేల పోస్టులను భర్తీ చేయలేదన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ డెబ్బైకి పైగా సీట్లు సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన జోష్యం చెప్పారు.తాము అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు నాలుగువేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని,ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేస్తామని,ప్రైవేట్ కంపెనీలలో స్థానికులకు 75% ఉద్యోగాలను కల్పించేలా ప్రయత్నిస్తామన్నారు.ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి తెలంగాణ ప్రభుత్వం పెట్టిన పథకం అన్నారు.నేటికి రాష్ట్రం లో విద్యార్థులకు రూ 4592 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. సరైన సమయంలో ఫీజు రీయంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని అన్నారు.విద్యార్థులలో చైతన్యాన్ని ఇవ్వవలసిన పాలకవర్గం కేటీఆర్ నుండి ఎమ్మెల్యేల వరకు విద్యార్థులకు గంజాయిని అలవాటు చేసే విధంగా రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు.గ్రామాలలోని విద్యార్థులు విద్యార్థి నాయకులు గ్రామస్తులను చైతన్య పరుస్తూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ను గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు.రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడ లేని విధంగా జరగబోయే ఎన్నికలలో ఓటు అడగడానికి వచ్చే టిఆర్ఎస్ నాయకులను నిరుద్యోగ యువత తమకు రావలసిన నిరుద్యోగ భృతి మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,వంగ వీటి రామారావు,పార సీతయ్య,వరప్రసాద్ రెడ్డి,బషీర్ రెండు నియోజకవర్గాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి...

### భువనగిరిలో రాస్తారోకో...
### ఎస్సీ, ఎస్టీ, బీసీసంఘం నాయకులు అరెస్ట్...



**వలిగొండ, ఆగస్టు 28 (మనం న్యూస్)** :భువనగిరిలో విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 6000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని రాస్తారోకో చేస్తుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సోషలిస్ట్ రాష్ట్ర నాయకుడు కూరెళ్ల మహేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుందని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. స్త్రైవర్లకు, ఫ్లైఓవర్లకు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది. ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందని, ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని, రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేసిందని, ప్రభుత్వం ప్రకటించిన 115 సీట్లలో 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం సీట్లు కేటాయించడం దుర్మార్గమని, ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలని, జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, బస్సులు దాహనాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి బైరు మణికంఠ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన శంకర్, బాలాజీ నాయక్, ఈర్లపల్లి వెంకటేష్, మల్లేష్, సాగర్, రాజ్ కుమార్, సుమలత, విఘ్నేశ్వరి, శ్రీలత, వనిత, తదితరులు పాల్గొన్నారు.

## వట్టే జానయ్య అరెస్టును తీవ్రంగా ఖండించిన యాదవ సంఘం అధ్యక్షులు.



**మునుగోడు,**
**ఆగష్టు 28(మనం న్యూస్) :**

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డీ సీ ఎం ఎస్ వట్టే జానయ్య అరెస్టును యాదవ సంఘం అధ్యక్షులు సాగర్ల లింగస్వామి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులను కక్ష రూపంగానే కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నరని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు సాగర్ లింగస్వామి, ఉడుత గణేష్ (ప్రింటింగ్ ప్రెస్), బీసం శ్రీశైలం, బూడిద లింగయ్య, మాలిగా యాదయ్య, నెల్లికంటి రాఘవేందర్, జక్కల్ ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని రక్షించాలి..!

– మద్దిమడుగు హనుమాన్ దీక్ష – పీఠాధిపతి జయరాం గురుస్వామి

**మిర్యాలగూడ ఆగష్టు 28 (మనం న్యూస్) :** మత సామరస్యాన్ని పాటిస్తూ,హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని హనుమాన్ శక్తి జాగరణ సమితి కమిటీ సభ్యులను హనుమాన్ శక్తి జాగరణ సమితి జాతీయ అధ్యక్షులు జయరాం గురుస్వామి కోరారు. సోమవారం స్థానిక హనుమాన్ టెంపుల్లో హనుమాన్ సేవ సమితి ఏర్పాటు చేసిన నియోజకవర్గ మీటింగ్ కు హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర అధ్యక్షుడు రాయప్రోలు మురళితో కలిసి హాజరయ్యారు. అనంతరం రూరల్, టౌన్ కమిటీలను వేశారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడారు. ఇప్పటి వరకు జిల్లాలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హిందువుగా పుట్టి హిందువుగానే మరణించాలన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రూరల్, టౌన్ తో పాటు నియోజకవర్గ కమిటీలతో హిందూ ధర్మాన్ని కాపాడవచ్చున్నారు. గ్రామాలలో హిందుత్వాన్ని పటిష్టం చేయవచ్చున్నారు. మిర్యాలగూడ పట్టణ కమిటీ అధ్యక్షుడు పతాని కృష్ణ , ఉపాధ్యక్షులు దాసరాజు జయరాజు , ప్రధాన కార్యదర్శి వరకాల సురేష్ , సహాయక కార్యదర్శి పాగా శ్రీను , ప్రచార కార్యదర్శిగా పగిడాల జయరాం , సత్యం లకు నియాక నియామక పత్రాలను జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర







అధ్యక్షులు జయరాం గురుస్వామి మురళి గురుస్వామి చేతుల మీదుగా అందుకున్నారు. ్యక్రమములో హనుమాన్ శక్తి జాగరణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి రూపావత్ దస్రు స్వామి , ముత్యాలు స్వామి , చిన్న స్వామి , నరియా స్వామి , రంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనాజీపురం గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య కార్యక్రమం



**మనం మోత్కూర్** :మోత్కూర్ మండలం అనాజీపురం గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్, గ్రామీణ భాగస్వామ్య కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా రావేప్ విద్యార్థినిలు పంటల రకాలు కోతులతో నష్టపోతున్న పంటలు. సాగు చేస్తున్న భూమిలో పంటల వారీగా శాతలు పంటలకు కలిగే చీడపురుగుల నష్టాలు చార్టర్ లో తెలియజేసి గోడల మీద అతికించారు గ్రామీణ సామజిక చిత్రపటంలో గుడి రోడ్లు బడి చెరువులు రైతు వేదికలు, అంగన్వాడీ కేంద్రం పాలకేంద్రం ఇళ్లు పంటలు పోస్ట్ ఆఫీస్ గ్రామ పంచాయతీ కార్యాలయం పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం నర్సరీ వంటివి పలు రంగురంగులతో గీసి తెలియజేసారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి టి. గోపినాథ్, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, రైతు బంధు సమితి సమన్వయకర్త సత్యనారాయణ. సర్పంచ్ ఉప్పల లక్ష్మీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలి

**– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




**భువనగిరి, ఆగస్టు 28 (మనం న్యూస్):** ప్రభుత్వ లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. సోమవారం నాడు ఆమె రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా ఫించన్, గొర్రెల పంపిణీ, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 1 న హైదరాబాదులో జరిగే ముగింపు కార్యక్రమానికి జిల్లా నుంచి హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని సూచించారు. వృద్ధాప్య, ఆసరా పెన్షన్ దారులు మరణించిన పక్షంలో వారి భాగస్వామికి పెన్షన్ బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, క్షేత్రస్థాయిలో పెండింగులో ఉన్న ఆసరా ఫించన్ దరఖాస్తులను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకం క్రింద నిర్దేశించిన యూనిట్ల గ్రౌండింగ్ కు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక, ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, ఎస్.సీ. కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 28 (మనం న్యూస్) :** విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్థానిక జేఏఎస్ గార్డెన్ మరియు ఫంక్షన్ హాల్ లో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సుమారు 30 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మానాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సర్పంచ్ జన్నాయికోడె నగేష్, తుమ్మల శ్రీకాంత్ రెడ్డి, బండారు సత్యనారాయణ, లోడి మధు, పాశం అనంత రెడ్డి, నాతి భిక్షపతి,మామిడి ఇంద్రా రెడ్డి, ఖలీమొద్దీన్, పంజాల శ్రీను, కట్టెకోల శ్రీను, వాకిటి వెంకట్ రెడ్డి, లోడి వెంకటేశ్వర్లు, వరికుప్పల మల్లేష్, అబ్బాస్, వెంకట్ రమణ, లక్ష్మీనారాయణ, కిష్టయ్య, గాయత్రి, కృష్ణవేణి, పద్మావతి, సంగీత, పద్మ, సరిత, శారద, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఎక్స్ లెంట్ విద్యార్థులు



**మణుగూరు, ఆగస్టు 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రైతన్నల శ్రమ, కష్టం విద్యార్థులు స్వయంగా గుర్తించి, తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో మణుగూరులోని ఎక్స్ లెంట్ విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటనను నిర్వహించారు. ఇందులో భాగంగా వారు పట్టణానికి దగ్గర గల అమ్మగారి పల్లి గ్రామంలోని ని పంటపొలాలను సందర్శించారు. విద్యార్థులు రైతు నేషాధారణ లో స్వయంగా పొలం పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ యూసఫ షరీఫ్ , కరస్పాండెంట్ ఆ ఖాదర్ సర్ , డైరక్టర్ యాకుబ్ షెరీఫ్ , ప్రిన్సిపల్ సమియ నయ్యర్ మేడం గారు, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.పాఠశాల చైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ, రైతు పుజే చం మన కడుపులు నింపడం కోసం రైతు పడే కష్టం. వర్ణనాతీతం అనీ, అటువంటి రైతు నిరాధరణకు గురి అవుతున్నారని తెలిపారు. అప్పుల బాధతో రైతన్నల ఆ త్ మ హ త్ య లు చేసుకోవడం శోచనీయం అని పేర్కొన్నారు. విద్యార్థులు రైతుల కష్టాన్ని గుర్తించి, వారిని గౌరవించాలని తెలిపారు. ప్రిన్సిపల్ సమియ నయ్యర్ మేడం మాట్లాడుతూ ప్రతి ని రోజా మునం తిని అన్నం మెతుకు రైతన్నల శ్రమ దాగి ఉందని, అటువంటి ఆహారాన్ని వృధా చేయకూడదని విద్యార్థులకు తెలిపారు. అంతకాకుండా నేడు ప్రతి ఒక్క డాక్టర్, ఇంజనీర్, కాలక్టర్ అవ్వాలన్న లక్ష్యాలను ఎంచుకుంటున్నారు తప్ప రైతుగా బ్రతకడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగిత వ్యవసాయం చేయండి. ప్రశ్నార్థ ఆహార ధాన్యాల ఉత్పత్తి ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. దీని గురించి భావి తరాలు ఆలోచించాలని అన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 28 (మనం న్యూస్):** ఆత్మకూర్ ఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18,000 ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలి అని అన్నారు. అనుభవం గల ఆశ వర్కర్లకు ప్రభుత్వం రెండవ ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సాంబులమ్మ, ఏఎన్ఎం మమత, ఆశ వర్కర్లు సరిత, పద్మ, శిరీష, రజిత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి సన్మానం



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 28 (మనం న్యూస్):** యాదగిరి గుట్ట లో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మూడో సారి టికెట్ వచ్చిన సందర్బంగా సోమవారం సురేంద్రపూరి నుండి లక్ష్మీనర్సింహా దేవాలయం వరకు బైక్లతో ర్యాలీ తీయడం జరిగింది. అలాగే మూడోసారి టికెట్ వచ్చిన సందర్భంగాఎమ్మెల్యేకి శాలువాతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ ఆత్మకూర్ మండల టిఆర్ఎస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఏనుగు వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబెర్ గజ్జెల్లి పరశురాములు, గజ్జెల్లి జానీ, గజ్జెల్లి కుమార్, గజ్జెల్లి మధు,పాల్గొనడం జరిగింది.

## భువనగిరి పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లలను చెరువు నీటిలో వదిలిన ఎమ్మెల్యే



**భువనగిరి, ఆగస్టు 28 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం భువనగిరి పట్టణంలోని పెద్ద చెరువులో తెలంగాణ మత్యశాఖ వారి ఆధ్వర్యంలో చేప పిల్లలను భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చెరువు నీటిలో వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబొయిన ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పిటిసి బీరు మల్లయ్య, ఇట్టబోయిన గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, బి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షులు కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి, ఉదారి సతీష్, గోమరి సుధాకర్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, నార్ల నర్సింగరావు, మరియు మత్స్య శాఖ అధికారులు మరియు నాయకులు, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.